# ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ

ಕೆಎಸ್‌ಕ್ಯುಎಎಸಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು–560003.

# KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

KSQAAC, Malleshwaram, Bengaluru–560003.

## ಮೌಲ್ಯಾಂಕನ – ಮಾರ್ಚ್ 2024 ಮಾದರಿ ಪ್ರಶ್ನೋತ್ತರ ಪತ್ರಿಕೆ

## Assessment - March 2024 Model Question Paper

**Class : 8** **Subject : First Language Telugu** **Marks : 50**
**Time : 2 Hours 30 Min**

**Information to be filled by the Student**

**Name of the Student :** ______________________________

**Student SATS No :** ☐☐☐☐☐☐☐☐☐ **Signature of the Student :** ______________

**Information to be filled by the Room Invigilator**

**School DISE Code :** ☐☐☐☐☐☐☐☐☐☐☐

**School Name :** ______________________________

**Cluster :** ______________ **Block :** ______________ **District :** ______________

**School Type : Govt.** ☐ **Aided** ☐ **Un-aided** ☐

**(Put "✓" mark for applicable information)**

**Signature of the Room Invigilator :** ______________

**Information to be filled by the Evaluator at the time of evaluation**

| Question Number | Obtained marks | Question Number | Obtained marks | Question Number | Obtained marks |
|---|---|---|---|---|---|
| 1 | | 11 | | 21 | |
| 2 | | 12 | | 22 | |
| 3 | | 13 | | 23 | |
| 4 | | 14 | | 24 | |
| 5 | | 15 | | 25 | |
| 6 | | 16 | | 26 | |
| 7 | | 17 | | 27 | |
| 8 | | 18 | | 28 | |
| 9 | | 19 | | 29 | |
| 10 | | 20 | | 30 | |
| - | | - | | 31 | |
| **Total marks** | | **Total marks** | | **Total marks** | |
| | | | | **Grand Total** | |

**Total marks obtained (in words) :** ______________________________

**Signature of the Evaluator :** ______________

**I. కింది వానికి నాలుగు జవాబులు ఇవ్వబడినవి. సరియైన జవాబును ఎన్నుకొని రాయండి:**

**(16 × 1 = 16)**

1. విద్య –వికృతి

(ఎ) విధి (బి) విదియ

(సి) విద్దె (డి) విధయు

జవాబు: ☐ ____________________

2. మునీశ్వర –దీని సంధి

(ఎ) సవర్ణదీర్ఘసంధి (బి) గుణసంధి

(సి) త్రిక సంధి (డి) ముణాదేశ సంధి

జవాబు: ☐ ____________________

3. ఆహార విహారాలు –దీని సమాసం

(ఎ) కర్మ దారయ సమాసం (బి) తత్పురుష సమాసం

(సి) ద్విగు సమాసం (డి) ద్వంద్వ సమాసం

జవాబు: ☐ ____________________

4. సువర్ణం, స్వర్ణం, కాంచనం–వీటికి పర్యాయ పదం

(ఎ) వెండి (బి) బంగారం

(సి) రాగి (డి) కంచు

జవాబు: ☐ ____________________

5. కీర్తి –దీనికి వ్యతిరేక పదము.

(ఎ) శృత కీర్తి (బి) స్వ కీర్తి

(సి) సత్కీర్తి (డి) అపకీర్తి

జవాబు: ☐ ____________________

6. ఎలుకలను చంపునది–దీనికి వ్యుత్పత్త్యర్థము నిచ్చుపదము.

(ఎ) పిల్లి (బి) పులి

(సి) కుక్క (డి) నక్క

జవాబు: ☐ ____________________

7. భాగీరథి అనగా

(ఎ) కృష్ణా (బి) గోదావరి

(సి) గంగ (డి) యమున

జవాబు: ☐ ____________________

8. లేఖ, జవాబు–వీనికి నానార్థము

(ఎ) తూర్పు (బి) పడమర

(సి) ఉత్తరం (డి) దక్షిణం

జవాబు: ☐ ____________________

[ Turn over

9. మాధవ–ఇది ఈ గణమగును

(ఎ)'మ' గణం (బి) 'భ' గణం

(సి)'న' గణం (డి) 'జ' గణం

జవాబు: ☐ ____________________

10. సుమతీ శతకకర్త

(ఎ)మారద వెంకయ్య (బి) ఏనుగు లక్ష్మణ కవి

(సి)వేమన (డి) బద్దెన

జవాబు: ☐ ____________________

11. లోకా లోకనం ఈ కవితా సంపుటి నుంచి గ్రహించబడింది.

(ఎ)దివ్వెల మువ్వలు (బి) సిరిసిరిమువ్వలు

(సి)ప్రపంచ పదులు (డి) క్షేత్ర బంధం

జవాబు: ☐ ____________________

12. భోగినీ దండకము వ్రాసినవారు.

(ఎ)నన్నయ (బి) బమ్మెర పోతన

(సి)వేమన (డి) బద్దెన

జవాబు: ☐ ____________________

13. తిక్కన మహాభారతమును ఈ పర్వము నుండి ఈ పర్వమువరకు రాశారు.

(ఎ) ఆదిపర్వం నుండి సభా పర్వము వరకు

(బి) సభాపర్వము నుండి అరణ్య పర్వము వరకు

(సి) ఆదిపర్వము నుండి విరాటపర్వము వరకు

(డి) విరాటపర్వము నుండి స్వర్గారోహణ పర్వము వరకు

జవాబు: ☐ ____________________

14. విద్య నేర్చిన వాడు

(ఎ) క్షత్రియుడు (బి) విప్రుడు

(సి) వీరుడు (డి) శూరుడు

జవాబు: ☐ ____________________

15. రాఘువ అసలు పేరేమి?

(ఎ) తాడిపత్రి రాఘువాచార్యులు (బి) శ్రీనివాస రాఘువాచార్యులు

(సి) తాడిపత్రి కృష్ణమాచార్యులు (డి) తాడిపత్రి అన్నమాచార్యులు

జవాబు: ☐ ____________________

16. కిలో వాట్ అనగా

(ఎ) పది వాట్స్ (బి) వంద వాట్స్

(సి) వెయ్యి వాట్స్ (డి) పదివేల వాట్స్

జవాబు: ☐ ____________________

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి** **(4 × 1 = 4)**

17. బయలాటకు మరో పేరు తెలపండి?

18. కుటీర పరిశ్రమల్ని ఎవరు ప్రోత్సహించాలి?

19. సహజ పండితుడు అనే బిరుదు ఎవరికి వున్నది?

20. గానాలు చేసేవారు ఎవరు?

**III. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి?** **(6 × 2 = 12)**

21. ముప్పది యేండ్ల సేవ ఏ విధంగా కవిని బాధించింది?

22. సాలె పురుగు ఎలాంటి నిర్మాణాలు చేసింది?

23. ఆడవారికి దయలేదని పూలు ఎందుకు భావిస్తున్నాయి?

24. సోమదత్తుడు ఆనందునిపై పగ ఎలా తీర్చుకోవాలనుకున్నాడు?

25. కిత్తూరు రాణి చెన్నమ్మ జన్మ స్థలం ఏది? ఆమె తండ్రి ఎవరు?

26. చెట్టుపైవున్న పక్షి పిల్లలను పిల్లి ఏ విధంగా చంపింది?

[ Turn over

**IV. కింది వానికి ఐదు లేక ఆరు వాక్యాలలో జవాబులు రాయండి?** **(3 × 3 = 9)**

27. కింది చిత్రమును గమనించి వ్యక్తి ఎవరో గుర్తించి ఆయన గురించి ఐదారు వాక్యాలలో రాయండి?



28. కింది చిత్రములో వున్నది ఎవరు? ఈ చిత్రంపై మీ అభిప్రాయం తెలపండి.



29. కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి.

బాపూజీ హృదయం వెన్నెల వలె చల్లనైనది.

[ Turn over

**V. 30. క్రింది అపరిచిత గద్యం చదివి దిగువ యిచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి:**

**1×4 = 4 (2×2=4)**


గాంధీ మహాత్ముడు పోరు బందరులో జన్మించాడు. అక్కడ అతని బాల్యంలో చదువు ఏమాత్రం సాగలేదు. అతని తండ్రి పోరుబందరు నుండి రాజకోట వచ్చి కొత్త ఉద్యోగంలో చేరాడు. అక్కడ గాంధీ విద్యార్థి జీవితం ప్రారంభమయ్యింది. అతడు ముందుగా సబర్బను స్కూలులోను, తరువాత హైస్కూలు లోను చేరి చదువుకున్నాడు. విద్యార్థి దశలో అతను ఎక్కువ బిడియంతో వుండి ఎవరితోనో కలిసిమెలిసి ఉండేవాడు కాడు. ఒకనాడు పరీక్షాధికారి ఐదు మాటలు చెప్పి వాటి వర్ణక్రమాన్ని వ్రాయమన్నాడు. వాటిలో కెటిల్ అనే మాట గాంధీ తప్పుగా రాశాడు.

ప్రశ్నలు:-

(అ) గాంధీ మహాత్ముడు ఎక్కడ జన్మించాడు? ఆయన విద్యార్థి జీవితం ఎక్కడ ప్రారంభమయ్యింది?

(ఆ) గాంధీ మహాత్ముడు ముందుగా ఏ స్కూలులో చదివాడు? అతను విద్యార్థి దశలో ఎలా వుండేవాడు?

**V. 31. కింది చిత్రమును ఆధారము చేసుకుని ఈ సమస్యను పరిష్కరించమని సంబంధిత అధికారి గారికి లేఖ?** **1 × 5 = 5**



12